

కలువకొలను సదానంద

ఊరి రివంతా ఒక్క [illegible] తోటమీద వడిపించగల సామర్థ్యంవున్నా— ఊరికి సంబంధించిన బాగోగులను గురించి పట్టించుకునే స్వభావంకాదు—శివకామయ్యది. స్వార్థంలో మునిగితేలడమేగాని—పదుగురికి ఉపయోగకరమైన కార్యాలలో అతడెప్పుడూ భోక్త్వం కలుగజేసికొని ఎరుగడు......అటువంటి మనిషి ఈవాడు తానై ముందుకువచ్చి, ఇటువంటి సత్కార్యానికి పదిమందినీ పురమాయించాడంటే—అది ఆశ్చర్యపడవలసిన విషయమే!....

పాకాల ఒక చిన్న బస్తీ. గోర్పాడు, ముత్యాలపల్లి, వెంకట్రామాపురం—ఈ మూడూ ఆ బస్తీకి ఉత్తరంగా ఒకే సరళరేఖలో ఉన్న చిన్న పల్లెలు. ఈ మూడు పల్లెలనూ కలుపుకుంటూ పాకాలనుండి వెంకట్రామాపురంవరకు మూడుమైళ్ళ పొడవున ఒక బండి బాట పోగిపోతుంది. ఆ బండిబాట గోర్పాడు వద్దనుండి ముత్యాలపల్లిదాకా—గుట్టలను చుట్టుకుని, అర్ధ వృత్తాకారంగా వంపుతిరిగింది. ఆ వంపు చివళ్ళను కలుపుతూ, ముత్యాలపల్లినుండి గోర్పా

# సంకల్పసిద్ధి

25-వ పేజీ తరువాయి

పదిహేనో ఏటనే పెళ్ళయిపోయింది......చదువుకు స్వస్తిజెప్పి, పెండ్లి జేసుకుని, పొలంపనులు చూసుకుంటూ ఇక్కడే ఉండిపో. కోటివిద్యలు కూం(డకు లోకువ! నా మాటవిను. బాగుపడతావు..!..'' అన్నాడు జానకిరామయ్య ......అదీ మాట! ఆయన మరో అరవైయేండ్లు (బతకాలి — అనుకున్నాడు మధుమూర్తి.

.....మధుమూర్తి ఆలోచనావీచికలు హఠాత్తుగా ఆగిపోయాయి.....వేసవికాలపు నీరెండకు అడ్డంగా గొడుగుపట్టుకుని, భుజాలను పయ్యెదతో కప్పుకుని నడిచి వస్తోంది మాలతి. ఆమె దగ్గరకు రాగానే—అందరితోబాటు మధుమూర్తి కూడా (ప్రక్కకు తొలగి నిలబడ్డాడు.ఆమె ఎప్పటివలెనే మౌనంగా ముందుకు సాగిపోయింది. కాదంటే—పోతూపోతూ బిగించిన పెదవులను ఒక్కసారి అటూ ఇటూ ఆడించడమొక్కటే (క్రొత్తదనం.

........ఆమె కనుమరుగైపోయేంతవరకూ వెనుకనుండి చూస్తూ, అలా నిలబడిపోవడం తనకు పరిపాటి. ఆ పని ఇప్పుడు చేయలేకపోయాడు అతడు. కారణం—తాను ఒంటరిగా లేడు.

.....(క్రమంగా వోను రూపుమాసిపోతోంది.... కాలిబాటను అటుండనిచ్చి, ముఖ్యంగా వోనును నేలమట్టం చేసివేయడం మధుమూర్తికి సుతరామూ ఇష్టంలేదు. హరిశ్చం(దునికికూడా ఒకప్పుడు ఇటువంటి ధర్మసంకటమైన పరిస్థితి సంఘటిల్లింది. అటు రాజాజ్ఞ; ఇటు తాళిగట్టిన భార్య!.....తను (ప్రియమైన ఆ గుబురులను చేజేతులా ఎలా ఛేదించగలడు మధుమూర్తి?

......తన (ప్రణయ(ప్రకరణంలో ఆ వోను మిక్కిలి (ప్రాధాన్యతను సంపాదించుకొన్నది. ఆ వోనులో ఒక్కమనిషితప్ప, ఇద్దరు చొరడం కష్టతరం. పదిహేనురోజుల(క్రితం పాకాలలో రైలు దిగి, తాతగారింటికి వస్తూవుంటే—ఈ వోను పడువు, మొట్టమొదటిసారిగా ఎదురుపడింది మాలతి. ఒక్కమనిషిమా(త్రమే నడిచిపోతూంటే ఇరుపార్శ్వాలలోని పొదలూ, కదలాడిపోయే ఆ ఇరుకుదారిలో ఒండొరులను దాటుకోవడానికి చాలా అవస్థపడవలసివచ్చింది. ఈ పరిస్థితిలో ఆమె ముఖం సిగ్గుతో ఎ(ర్రబారింది. (ప్రక్కలకు తొలగినా ఇద్దరి భుజాలూ రాచుకోక తప్పలేదు. మధుమూర్తి హృదయంలో ఈ మధురానుభూతి గాఢంగా నాటుకొన్నది.

ఆతర్వాత అతడు హృదయాన్ని అదుపులో పెట్టుకోబోయినా— అది పై సంఘటనవలన రేకెత్తిన వేదనామాధుర్యానికి గురికాక తప్పలేదు. ఆమె రెండు మూడు రోజులు అటూ ఇటూ తిరుగాడుతూ కనిపించడంతో ఆమెనుగురించిన వివరాలు సేకరించడం సులభమే అయింది.

"ఆమె రోజూ ఇటువెళ్ళి వస్తూఉంటుందే—ఎక్కడైనా స్కూల్లో పనిచేస్తోందా?...." అని అడిగాడు ఒక (ప్రాంతీయుణ్ణి.

"అవును!" అని జవాబు.

"అయితే— ఇది గొప్పవిషయమే! (స్త్రీ ఉద్యోగం చేయడాన్ని పల్లెలుకూడా (ప్రోత్సహిస్తున్నాయంటే—దేశంలో మహిళాభ్యుదయం పూర్తిగా సాధించబడినట్లే!.....ఆమె తం(డి రంగయ్య ఎంతటి ఆదర్శవంతుడోకదా?....."

"ఆమెతం(డి; రంగయ్యకాదు శివకామయ్య!"

ఆమెనుగురించి తెలుసుకోవడంలో తాను చూపిన నేర్పుకు తనే మురిసిపోయాడు మధుమూర్తి.

మాలతి సెకండరీ(గేడు ప్యాసై, గోర్వాడు (ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయినిగా పనిచేస్తోంది. నిజానికి ఆమెకు వచ్చిన మార్కులకు అధికారులామెను ఏ ఉన్నతపాఠశాలకో వేసి ఉండవలసింది. కాని, లోకానుభవానికి కాణాచిఅయిన శివకామయ్య లాభనష్టాలు రెంటినీ తూచి, తన కూతుర్ని గోర్వాడులో వేయించుకున్నాడు. దేశంలోని పాఠశాల లన్నిటిలోనూ—అతనిఇంటికి అతిసమీపంగా ఉన్నది — గోర్వాడుస్కూలు. పు(త్రికకోసం ఇంటి(ప్రక్కనే ఒక స్కూలు పెట్టించడానికి శివకామయ్య (ప్రయత్నిస్తున్నాడన్న (ప్రవాదంకూడా లోకులలో కద్దు....

"శివకామయ్యకేం?......రాజాధిరాజు! ఇటు సేద్యం, అటు వ్యాపారం, మరొక(ప్రక్క అమ్మాయి సంపాదన......" అని ఎవరైనా చనువువున్నవాళ్ళు ఎత్తిపొడిస్తే—"అదంతే! నా ఇష్టం, తన ఇష్టం ఉన్నంతకాలం అమ్మాయి ఉద్యోగం చేస్తూనే ఉంటుంది. ఒక అయ్యచేతిలోపెట్టిన తరువాత వాడి ఇష్టం!...." అంటాడు శివకామయ్య.

......మాలతి (ప్రతిరోజూ ఉదయం పాఠశాలకు వెళ్ళి, సాయంకాలం తిరిగివస్తుంది. మధ్యాహ్న భోజనం తీసుకువెళ్ళడం సేద్యగానిపనులలో ఒకటి.

ఆమె రాకపోకలు అందరికిమల్లేనే కాలిబాటలోనే జరిగిపోతుంటాయి.

......చదువుసంధ్యలతో నిమిత్తంలేక వి(శ్రాంతిగావున్న మధుమూర్తి బు(ర్రనిండుకూ, నిర్విరామంగా పని తగిలింది. వయస్సుపెట్టే యాతనకు అతడు తాళలేకపోయాడు. మాలతిసుందరమూర్తి వికసితపద్మమైతే—అతని మనస్సు సర్వకాలసర్వావస్థల్లోనూ ఆ పద్మంచుట్టూ తిరిగే (భ్రమరమైపోయింది.

చిలిపితనానికి మారుపేరే మధుమూర్తి. (ప్రతి ఉదయమూ, సాయంకాలమూ—మాలతి కంటబడేంతవరకు అతడు వోనుదగ్గర వేచివుండేవాడు. ఆమె వోనులో (ప్రవేశించగానే—మధుమూర్తి ఆమెకు అభిముఖంగా వెళ్ళేవాడు. లేడిపిల్లలా మాలతి అతనివైపు బెదురుచూపులు చూచేది. ఆమె భీతనయనాలను చూచి, పులకాంకితుడయ్యేవాడు—మధుమూర్తి. మాలతిమా(త్రం నోరు విప్పేది కాదు. అతనివైపు ఒక్క (ప్రసన్నవీక్షణమైనా (ప్రసరింపజేసేదికాదు. ఎదురుగావచ్చే ఆ యువకుణ్ణి ఒక అగ్ని జ్వాలగా భావించి, తన శరీరకుసుమం ఆమంట తాకిడికి ఎక్కడవాడిపోగలదో అన్న భయంతో (ప్రక్కకు ఒదిగి, గబగబ ముందుకు సాగిపోయేది. మధుమూర్తికి ఒకింత కోపం వచ్చేది. ఆమె తన అర్ధాంగి అయివుంటే—ఆమెపైన అలుకవహించి, ఒకటి రెండు పూటలు నిరాహారదీక్ష కొనసాగించేవాడేమోగానీ—ఇప్పుడుమా(త్రం అతనికోపం ఆమెనేమీ చేయజాలదు. ఆమె కటాక్షవీక్షణంకోసం—ఇంతగా పరితపించిపోయే తనలో నిరాశనురేపి పోతున్నందుకు—ఆమెకు విధించవలసిన శిక్ష ఏమిటో అతనికి తోచేదికాదు. తాను న్యాయశా(స్త్రం తీసికోవడమే సంభవిస్తే—న్యాయశా(స్త్ర(గంథాలలో ఆ వివరాలేమైనా వున్నాయేమో చూడాలి.....

తన దినచర్యలో (ప్రధానకార్య(క్రమం, ఇలా సాగిపోతుండగా—కాలిబాటను గమనయోగ్యం చేసుకోవాలన్న 'దురుద్దేశం' (గామస్థులకు కలగడం—మధుమూర్తికి కాలి(క్రింది సోపానాన్ని (క్రిందికి లాగివేసినట్లైంది. ఇక రేపో మాపో తాను తన స్వ(గామానికి (ప్రయాణం కావలసివున్నా—తనకు ఉల్లాసాన్ని, అవ్యక్తానందాన్ని (ప్రసాదించే ఈ కార్య(క్రమానికి ఇంతలోనే భంగం వాటిల్లడం తనకు ఇష్టంలేదు. అయినా—తన ఇష్టాయిష్టాల (ప్రసక్తి ఎవరికి కావాలి?......



